# 25

# పాపము యొక్క సమస్య

## రోమీయులకు 3:23; 6:23

*"ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమీయులకు 3:23).*

తాను తప్పిపోయి ఉన్నాడని ఒకనికి తెలియక పోయినట్లైతే తాను రక్షింపబడ-ాలని ఎలా కోరుకొనగలడు? పాపము ఉనికి కలిగియుండదని ఎవరైనను ఎలా చెప్పగలరు?

### ఒక ముఖ్య చర్చినీయాంశం

పాపము అనునది బైబిలు అంశములలో ఒక ముఖ్యమైన అంశం. ప్రజలకు పాపము గురించి తెలియపర్చుటకు దేవుడు మోషే ధర్మశాస్త్రమును యిచ్చాడు: "ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలమూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు; ధర్మశాస్త్రమువలన పాపమనగా ఎట్టిదో తెలియబడ-ుచున్నది" (రోమీయులకు 3:20). "దేవుడొక్కడే తప్ప మరి ఎవడు పాపములు క్షమింపగలడు?" అని యూదుడు అడిగిన ప్రశ్న మంచిది (మార్కు 2:7; లూకా 5:21). మానవాళితో, పాపము యొక్క సమస్య జయింప వీలుకానిది! పాపమును మరుగుచేయ లేము; అది క్షమాపణ మాత్రమే పొందగలదు. పాపమంటే ఏమిటో మనము అర్థము చేసుకొన్నప్పుడు, మనము చాలా ఆశ్చర్యపోదుము – క్షమించుటకు ఎందుకు దేవునికి కష్టమైనదని కాదు గాని, అలా చేయుటకు ఆయనకు ఎందుకు అవసరమైనదని ఆశ్చర్యమగుదుము! పాపములో ఉన్న మానవుడు రక్షించబడునా? "పరిశుద్ధుడైన" మరియు పాపమునకు దూరముగా ఉన్న దేవుడు, పాపమును క్షమించునా? (యెషయా 6:3; చూడు ప్రకటన 4:8). ఆయన సర్వశ్రేష్ఠ పరిశుద్ధుడు. సిలువ ద్వారా మాత్రమే ఈ నీతిమంతుడైన దేవుడు మనలను క్షమించగలడు.

### విశ్వ ఫలితాలు

ఆదాము మరియు హవ్వలు "ఒక్క పండు ముక్కను మాత్రమే" తీసుకొన్నారు. అంత మాత్రం చాలు! హత్య చేయలేదు, అనైతికము, దొంగతనం, దూషించడం, లేదా అసభ్యంగా వ్యవహరించడం వంటివి మానవాళిని పాపము చేయుటకు బలవంత పెట్టలేదు. ఆదాము మరియు హవ్వ పాపము చేసినప్పుడు, పరలోకమందు, నరకమునందు, మరియు భూమి పైన అన్నియు మార్చబడినవి! దేవునికి, మానవునికి

మరియు అపవాదికి అన్నియు వ్యత్యాసమైయున్నవి! మానవునిలో సమస్తము మార్చబడినవి. అతను శాశ్వతముగా దేవునినుండి అన్యాక్రాంతం చేయబడ్డాడు. మరియు అతని భార్యనుండి దూరము చేయబడ్డాడు, మానవ జనాంగం ఎప్పటికి అలాగుననే ఉండనేరదు. "నీవు ఎక్కడ ఉన్నావు?" అని ఆదాముతో దేవుడు అడిగిన ప్రశ్నతో ఆశ్చర్యం లేదు (ఆదికాండము 3:9). ఆదికాండము 2, మరియు 3లను చదివి మరియు భయపడుము! మానవుడు పడిపోయాడు, శాపగ్రస్తుడైన పాపి.

"ఒక్క ముక్క" కంటె ఈ చరిత్రకు చాలా విషయములున్నవి. ఆదాము మరియు హవ్వలు తమ జీవితములోనికి అపవాది ప్రవేశించునట్లు అనుమతించారు. వారు సాతాను మాట విన్నారు, అతనిని నమ్మారు, మరియు అతనికి లోబడినారు. వారు దేవునికి అవిధేయులైనారు. దేవుడు దేవుడే, మరియు సృష్టించిన హక్కు ద్వారా మానవుడు దేవునికి చెందినవాడు. ఆదాము మరియు హవ్వలు దేవుని అధికారమునకు వ్యతిరేఖముగా ఎదురు తిరిగినారు.

ఒక వ్యక్తి తన సొంత దురాశలవలన లాగబడినప్పుడు తాను శోధించబడును (యాకోబు 1:14). బాహ్యమున పాపం చేయుటకు ముందు అంతరంగమందు పాపం చేయుదుము. పాపము మన యొక్క ఉన్నతమైన స్వంత ఎన్నిక. దేవుడు దేవుడుగా ఉంచుటకు ఇది తిరస్కారము; మనుష్యుడు మనుష్యునికంటె గొప్పగా ఉండ ప్రయత్నం. దేవుని కంటే మనకు ఎక్కువ తెలుసు, లేదా శ్రేష్ఠమైనవి తెలుసు అను మన ఆలోచనే పాపము.

దేవునితో మానవుని యొక్క సంబంధము ఇప్పుడు త్రుంచి వేయబడినది, విశ్వాస ఘాతకమయింది, మరియు చెరిపివేయబడింది. దేవుడు పాపమును గూర్చి చింతించువాడు. వాస్తవములో, మానవుడు పాపము చేసినప్పుడు, తానే సొంత దేవునిగా మారుటకు నిర్ణయించుకొనును.

దేవునికి దూరముగా, పాపులు తమ పాపములయందు చనిపోయి ఉన్నారు (ఎఫెసీయులకు 2). పాపమువలన వచ్చు జీతము మరణము (రోమీయులకు 6:23). మన పాపములు క్షమించబడకపోయినట్లైతే, దేవునినుండి మనము శాశ్వతముగా దూరపర్చబడుదుము (యెషయా 59:2, 3). చరిత్రలో యుద్ధము, హింస మరియు గందరగోళము అన్నియు ఆ "ఒక్క పండు ముక్క"తోనే ప్రారంభమైనది. అది అప్పటికి జరగకముందే దేవుడు ఆదాముతో దీనిని గూర్చి చెప్పాడు. ఎలాగైనా, దేవుడు స్థాన భ్రష్టుడైయాడు. అప్పటినుండి, అపవాది దేవునిగా, యువ రాజుగా, మరియు లోకము యొక్క తండ్రిగా ఉన్నాడు (యోహాను 8:44; 12:31; 14:30; 16:11; 2 కొరింథీయులకు 4:4).

రక్షింపబడుటకు, పాపము చేసినవారు పాపమును దేవుడు చూచునట్లుగా చూడవలెను. పాపము యొక్క భయంకరమును చూడనంతవరకు పాపులు మారుమనస్సు పొందరు. దేవుడంటే భయపడనివారు పాపమంటే కూడా భయపడరు. దేవుని గూర్చి పరిశుద్ధమైన దృక్పథం కలిగియున్నవారు పాపము యొక్క ఘోరత్వాన్ని గ్రహించగలరు.

దేవుడు పాపమును అసహ్యించుకొనును, మరియు మనము కూడా ఖచ్చితముగా పాపమును అసహ్యించుకొనాలి; కాని, దుఃఖకరమైనదేమంటే, అనేకమంది, పాపమును పాపముగా అసహ్యించుకొనరు. మనము ఎంత పరిశుద్ధులమగుచుంటామో, అంత ఎక్కువగా పాపమును అసహ్యించుకొంటాం, ఎందుకనగా దేవునితో ఉన్న మన సంబంధమునకు అది ఏమి చేయునో మనము అర్థము చేసుకొన్నాం.

## నిరాశ మరియు నిస్సహాయం

పాపములో ఉన్న మనుష్యుడు తనను తాను రక్షించుకొనలేడు. అతను రక్షణను సంపాదించలేడు, కొనలేడు, లేదా దానికి అర్హత గలవాడు కాడు. రక్షించబడుటకు చాలినంత తెలుసుకొనలేం మరియు సరిపోయినంత చేయలేం. ఒక పాపి చేయగలిగినదంతా మారుమనస్సుపొంది మరియు దేవునికి లోబడగలిగినదే. ఇంకెవరూ అతనికొరకు దానిని చేయలేరు.

మన గాయముల కొరకు లేక అలవాట్ల కొరకు చనిపోవుటకు యేసు రాలేదు. ఆయన మన పాపముల కొరకు చనిపోయాడు (రోమీయులకు 5:6, 8; 1 పేతురు 1:18, 19). మనము ఆయన యొద్దకు వచ్చినప్పుడు, ఆయన రక్తమందు మనము కడుగబడుచున్నాము (1 కొరింథీయులకు 6:11; హెబ్రీయులకు 10:19; ప్రకటన 1:5; 7:14). యేసు *పాపముగా* చేయబడ్డాడు, కాని *పాపము* చేసినవాడు కాడు (2 కొరింథీయులకు 5:14-21).

ఎన్నుకోవలసినది మనమే. యేసు ద్వారా సిలువ మీద మన పాపములకు శిక్ష పొందుదుమా లేదా నిత్యము నరకములో పడవేసే శిక్షను పొందుదుమా.

మన పాపముల విషయములో వ్యవహరించుటకు మనకు ఒకే ఒక మార్గముంది: వాటిని యేసు క్షమించునట్లుగా చేసుకొందాం. ఆయన దానిని చేయుటకొరకు మనము ఖచ్చితముగా మన పాపముల విషయములో మారుమనస్సు పొందాలి, వాటి విషయమై చనిపోవాలి, మరియు బాప్తిస్మమునందు వాటిని కడిగివేసుకోవాలి (చూడు అపొస్తలులు కార్యముల 2:38; 22:16; రోమీయులకు 6:1-7; 1 పేతురు 2:24).

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*